Reg. No. 1118. విడిపత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO Editor : S. SAMBHU PRASAD

Vol 30. Andhra Patrika Madras, Tuesday, 11-5-43 No. 33

గాంధిజీతో ఒడంబడిక చాలదు

జిన్నాకు హిందూసభ సమాధానం

పాకిస్థానుకు ప్రతిఘటన

న్యూఢిల్లీ, మే 10:— అ. భా. హిందూమహాసభ కార్యవర్గమువారు నేడిక్కింది తీర్మానము గావించిరి:- గాంధి గారును, కాంగ్రెస్‌వారును తనకు వ్రాయవలెనని జిన్నాగారు కోరియుండిరి. అధికారమును సంపూర్ణముగ లీగుహస్తగతము చేయు సిద్ధముగా నున్నవారు అనుకూలముగా ప్రత్యుత్తరమొసంగుదురను ఆశతో జిన్నాగారిట్లు చెప్పిరని తలపవచ్చును. ఈ పరిస్థితులలో పాకిస్థాను ఉపద్రవమును హిందూమహాసభవారు ఒంటరిగా ప్రతిఘటింపవలసి వచ్చునని సభవారు గ్రహించుచున్నారు. హిందూసోదరులందరు యిందుకు సిద్ధముగా నుండవలెను. హిందువుడను అని ప్రమాణము చేయువారిని తప్ప మరెవ్వరిని ప్రజాప్రతినిధి సంస్థల కెన్నుకొనరాదు. ఇటీవల ముస్లిమ్ లీగుసభలో గావింపబడిన తీవ్రోపన్యాసములు హిందువుల సంప్రదాయ సిద్ధమగు ఓర్పుకును, పౌరుషమునకును సవాలుగా నున్నవని తలపటకవకాశమేగ్రుదుచున్నది.

ప్రతిఘటన కార్యక్రమము

దేశస్థులందాని, విదేశీయులుగాని హిందువులపై గావించు 'దురాక్రమణ' నెదుర్కొనిన పిలుపటకుగాను వర్కింగ్ కమిటీవారు ఒక కార్యక్రమమును తయారుచేసిరని ప్రకటింపబడుచున్నది.

హిందూ వారసత్వపుబిల్లు

బిలునామా వ్రాయకుండ చనిపోవు హిందువుల వారసత్వమునకు సంబంధించిన బిల్లును యుద్ధానంతరమువరకు ఆపియుంచవలెనని సభవారభిప్రాయపడిరి.

బెంగాల్ గవర్నరువర్యకు అసమ్మతి

ఫజ్లుల్ హక్కుగారిచే బలవంతముగా రాజీనామా నిప్పించినందులకు సభవారు బెంగాల్ గవర్నరుచర్యను ఖండించి, శాసనసభలో నత్యధికసంఖ్యాకులను హిందూ సభ్యుల అభిప్రాయమునకు వ్యతిరేకముగా ముస్లిమ్‌లీగు మంత్రివర్గ నిర్మాణమునకు తోడ్పడిన ముగ్గురు హిందూమంత్రుల చర్యను గర్హించిరి. ఒరిస్సా ప్రతినిధియగు పండిత నీలకంఠదాసుగారు కమిటీ సభ్యుడుగా చేర్చుకొనబడెను.

పంజాబుహిందూసభను బలపరచు ప్రయత్నము

రాజా నరేంద్రనాథుగారిసూచనలు

లాహోరు, మే 10:— పంజాబు హిందువులలో చీలికలు కలుగకుండ చేయుటకును, శాంతియుతో హిందూ సభకార్యక్రమము బాగుగా జరుగుటకును పంజాబుహిందూసభ అధ్యక్షుడగు రాజా నరేంద్రనాథుగారు ఒక ప్రణాళికను సూచించియున్నారు. డా॥ శ్యామప్రసాద ముఖర్జీగారేర్పరచిన బోర్డువారు తమ కార్యదర్శి ద్వారాగాని, అన్యులచేతగాని రాష్ట్రములో హిందూసభల నేర్పాటుచేయించవచ్చుననియు, వారి సహాయమును తాను గైకొనవచ్చుననియు ఆయన సూచించుచున్నాడుకాని, పంజాబు హిందూసభవారిట్టి అధికారము నొసంగకపోవుటచే ఆయన ఈక్రింది మరతులను సూచించుచున్నాడు:

(1) ఇదివరకే హిందూ సభ లేర్పడియున్న స్థలములలో క్రొత్తసభల నేర్పరుపనవసరములేదు, (2) రాష్ట్రీయసభవారు నియమించిన ప్రచారకునికి పూర్వమే బోర్డు కార్యదర్శిసభి నేర్పాటుచేసియుండినచో రాష్ట్రీయసభప్రచారకుడు క్రొత్తసభల నేర్పరుపరాదు. మొదట రాష్ట్రీయకమిటీ ప్రచారకుడు సభ నేర్పరిచియుండినచో బోర్డు కార్యదర్శి క్రొత్తసభల నేర్పరుపరాదు.

(3) రాష్ట్రీయునందలి హిందూసభలన్నిటిని అజమాయిషీ చేయుట కొక కేంద్రసంస్థ యుండవలెను.

రాష్ట్రములో చీలిక లేకుండచేసి, అందరు కలిసికట్టుగా పనిచేయుట కిదియొక్కటే మార్గమని రాజా నరేంద్రనాథుగారు రనుచున్నారు.

లండనులో విమానదాడి హెచ్చరిక

లండను, మే 10:— లండనునగరంలో విమానదాడి హెచ్చరిక చేయబడెను. విమానాలు కన్పించలేదు. బాంబులు వేయలేదు. హెచ్చరిక కొంచెంసేపు మాత్రమే యుండెను.

మాల్టాపై సహస్ర శత్రువిమాన సంహారం

వాలెట్టా, మే 10:— మాల్టావద్ద ఇంతవరకు 999 జర్మనువిమానాలు పడగొట్టబడెను. జే జే లింగారు 1,000 విమానాల్ని ఇటీవల పడగొట్టెను. సిసిలీ దక్షిణభాగమున 4 జర్మను విమానాలలో 3 పడగొట్టబడెను.

ట్యూనీసియా యుద్ధము

శత్రువుల ప్రతిఘటన శిథిలమై పోయింది

60 వేల సైనికులు ఖైదీలుగా చిక్కిరి

బాన్ ద్వీపకల్పమునకు బ్రిటిషు యుద్ధనావల ముట్టడి

లండను, మే 10:— అమెరికనుసైన్యము పోరుచున్న ప్రాంతములో యుద్ధము ముగిసినది. జర్మనుసేనా అన్నట ఎటువంటి మరతులు తాము కోరకుండ అమెరికనులు పెట్టిన మరతులకు లోబడి లొంగిపోయిరి. ఈ ప్రదేశములో బిజర్టాకు ఆగ్నేయమున జరిగిన యుద్ధమే అఖరు యుద్ధము. బిజర్టా ట్యూనిసుల మధ్య జరిగిన పోరులో కొందరు జర్మనుసైనికులు హతులైరి.

25 వేల మంది ఖైదీలు

అచ్చగా ఈ ప్రదేశమున మాత్రమే 25 వేల మంది శత్రుసైనికులు ఖైదీలుగా పట్టుపడిరి. ఖైదీలలో అరుగురు జర్మను సేనానులు. నిన్న 11 గంటలకు ఇచ్చట శత్రువు లొంగుటయు, యుద్ధము ఆఖరగుటయు జరిగెను. ఖైదీలైన అరుగురు జర్మను సేనానులలో ఒకరు క్రాస్‌గారు. అమెరికనుల మరతులను తెలుపుటకై శత్రుశిబిరమునకు పోయిన అధికారికి క్రాస్ గారు సలాముచేసి సామానులు సర్దుకొని ఆ అధికారితో కూడ అమెరికను శిబిరమునకు వచ్చి అచ్చటి అమెరికను సైనికాధికారికి మరల సలాముచేసిరి. బారొసెట్టుగారును ఇతర జర్మను సేనానులును ఆ విధముగానే చేసిరి. వీరితో కరస్పర్శనము గావించుటకు అమెరికను సైనికాధికారికి కొంచెమైనను ఇష్టములేక పోయినను మర్యాదకొఱకు చెయ్యి ఇచ్చెను. యుద్ధము ముగియకముందు బిజర్టాకు ఆగ్నేయమున ఫారీనా రేవునుండి శత్రువు తప్పించుకొనిపోవుటకు పాటుపడుచుండెను. అమెరికనులు ఫిరంగులతో వారిని మట్టగించుచుండిరి. యుద్ధం చాలించి లోబడిన జర్మను సైనికులను ఖైదీలుగా తీసికొనివచ్చుటకు 500 లారీలు క్రొత్తగా అవసరమయ్యెను. కేంద్రస్థానమునకు కబురుపంపి అచ్చటినుండి అమెరికనులు వాటిని తెప్పించిరి. యుద్ధవిరమణమునకు అమెరికనులు పెట్టిన మరతు లేవనగా "(1) జర్మనుసైనికులు తమ ఆయుధములన్నిటిని ఒప్పగించవలెను. ఆయుధములను ధ్వంసము చేసికొనరాదు. (2) ఖైదీలుగా చిక్కవలెను కాని సముద్రము మీదుగా ట్యూనీసియానుండి పారిపోవుటకు ప్రయత్నము చేయరాదు. పారిపోవువారిని అమెరికనులు పట్టుకొన్నచో, ఖైదీలుగా పరిగణించరు. వెంటనే తుపాకితో కాల్చి తుదముట్టింతురు.

గంటకు వెయ్యిమంది ఖైదీలు

గంటకు వెయ్యిమంది చొప్పున శత్రుసైనికులు ఖైదీలుగా వచ్చి చేరుచున్నారు, అని ఆల్జియర్సు రేడియో ప్రకటించెను జర్మను విమానదళాధికారియగు బాన్ సెంజీగారు ఖైదీలలో ఒకరు. బ్యూలాబిలాస్‌గారు మరొకరు. అరుగురిలో మరి యిద్దరి పేర్లు వెబెర్ మాంటూఫెల్.

అమెరికను లిక్కడ ఖైదు చేసినంతమంది సైనికులు మరి ఎక్కడను వారికి చిక్కలేదు. నిన్న వారికి పర్వదినమరి చెప్పవచ్చును. ఎచ్చట చూచినను జర్మనుఖైదీలమయముగా నున్నది.

జర్మను సేనానులు అమెరికను శిబిరమునకు రాగానే అమెరికను అధికారితోపాటు వారికికూడా బంగాళాదుంపలకూర రొట్టె వెన్న సమృద్ధిగా పెట్టగా వారి కాశ్చర్యము కలిగెను. రోజూ మీ కింత తిండి పెట్టుచున్నారా అని పదిసార్లడిగిరి. తిన్న తర్వాత ప్లేట్లు కడిగికొనిరి.

బాన్ ద్వీపకల్పపు ముట్టడి

ట్యూనీసియా ఈశాన్యపు అగ్రమగు బాన్ ద్వీపకల్పములోనికి ట్యూనిసు ప్రదేశమునుండి పారిపోయిన కొంత శత్రుసేన ప్రవేశించినట్లున్నది. ఈ ద్వీపకల్పమునుండి సిసిలీకి పారిపోకుండ మిత్రయుద్ధనావలు ముట్టడి వేసినవి. శత్రువుసేనలను మొత్తముగా ఖాళీచేయించి తీసికొనిపోవుటకు నావల సముదాయమును కాని విమానములనుకాని పంపుటలేదు. చిన్నచిన్న బోట్లమీద ట్యూనీసియానుండి శత్రుసైనికుల గుంపులు బయలుదేరుచున్నవి. బ్రిటిషు నౌకాదళమును విమానదళమును వాటిని పసిపట్టి ముంచుచున్నవి. జర్మను సైనికులు క్రిక్కిరిసియున్న ఒక దోనె రెండుగా బ్రద్దలై లోపలనున్న వారినందరిని ముంచివేసెను. బాన్ ద్వీపకల్పము యొక్క ఉభయతీరములకు మిత్రవిమానములావరించియున్నవి. వాటి కన్నుకప్పి శత్రుసైనికులు బోట్లపై సురక్షితముగా వెడలిపోవుటకు వలనులేదు. హాలండు ఫ్రాన్సులపై జర్మనీ దండెత్తిన మూడవ సంవత్సరములో ట్యూనీసియానుండి జర్మను లీతిగా పలాయనము సాగించవలసిన దుస్థితి ఏర్పడినది. పలాయన మసుటకును వీలు కనపించుటలేదు.

(2 పేజి చూడుడు)

ఆరకాను యుద్ధం

మాంగ్డాలో బ్రిటిషుసేన లుండజాలవు

కాక్సు బజారుకు ఉపసంహరింప బడును

కలకత్తా, మే 11:— బూతెడాంగులో జపానుసేనలు స్థావర మేర్పరచుకొనుటవల్ల మాంగ్డాలో బ్రిటిషు సేన నిలవటం కష్టమవుతుంది. బూతెడాంగు నుంచి మాంగ్డాకు రోడ్డుకలదు.

ఇంకొక 15 రోజులకు యీ ప్రాంతాలలో వర్షాలు ఆరంభం కాగలవు.

మిత్రసేనలు మాంగ్డానుంచి కాక్సుబజారుకువచ్చి చేరగలవు.

ఇచటి జపాను విమానాలు చాలా చురుకుగా పనిచేయుచున్నవి.

బవుక్రీ బజారుకు కాక్సుబజారుకు బ్రిటిష్ సేనలు వెడలిపోవునప్పుడు వెనుకకు పోవుచున్న బ్రిటిషు సేనలపై జపానువారు బాంబులు వేసి బ్రిటిషు నావలను విధ్వంసముచేయ ప్రయత్నించెదరు.

మంగ్డాకు దక్షిణంగా గస్తీ సంఘర్షణలు

మాంగ్డాకు దక్షిణంగా ఉభయపక్షముల గస్తీ సేనలకు సంఘర్షణలు జరుగుచున్నవి. చిండ్విను ఎగువప్రాంతాలలో చిండ్విన దరికి రెండు తీరములమీదను మన సేనలు చురుకుగా పనిచేయుచున్నవి. టామాంటె ప్రాంతంలో జరిగిన సంఘర్షణలలో 15 మంది జపానుసైనికులు మరణించిరి.

మాయూనదిమీద నున్న రెండు జపాను పడవలను నిన్న బ్రిటిషు గస్తీసేనలు ముంచివేసెను. బూతెడాంగువద్ద ఒకనావ ముంచబడెను. రాతెడాంగువద్ద 4 సంపను పడవలు ముంచబడెను. తాంగుబజారావద్ద కూడా జపానువారికి చాలానష్టము కలుగజేయబడెను.

ప్రోమువద్ద నదిలోతిరిగే స్టీమరు ముంచబడెను. ఒక కిరసనాయిలుపడవ ముంచబడెను.

అమెరికను విమానదాడులు

మాండలేకు 107 మైళ్ల దక్షిణంగా ఉన్న యామెతానుమీద బాంబులు వేయబడెను.

బర్మా వాయవ్యప్రాంతంలోని కామాయింగు ప్రాంతంలో బాంబులు వేయబడెను.

పాలెర్మోపై 400 అమెరికను విమానాల దాడి

లండను, మే 10:— సిసిలీలోని పాలెర్మో అను రేవుపై 400 అమెరికనవిమానాలు సుమారు 10 లక్షల పౌనుల బరువుగల బాంబులను వేసెను. రేవులోని ఒకనావ పగిలిపోయెను. అచటి రేవు ధ్వంసంచేయబడెను. ఈదాడి పట్టపగలు జరుపబడెను. ఇంక ఈ విమానదాడి ఒక్క చతురపుమైలు వైశాల్యంగల ప్రదేశంమీద జరుపబడెను.

లికాటాపై విమానదాడి

సిసిలీలోని లికాటామీద బ్రిటిషు విమానాలు బాంబులు వేసెను. అచట గంధకం ఫ్యాక్టరీలు గల ప్రదేశం మీదను రైలుమార్గముల మీదను బాంబులు వేయబడెను.

సిసిలీలోని మర్సాలా మీదను బ్రిటిషు విమానాలు గత రాత్రి బాంబులు వేసెను.

గేలా విమానాశ్రయం మీద బాంబులు వేయబడెను. సిసిలీలో 3 శత్రు విమానాలు పడగొట్టబడెను.

చైనా యుద్ధము

చంకింగు, మే 10:— హూనానుపరగణా ఉత్తరభాగంలో టంగుటింగు సరస్సు దక్షిణతీరమందు జపాను సేనలు కొంతస్థావరమును ఏర్పరచుకోవలెనని ప్రయత్నించెను. కాని యీ ప్రయత్నములు విఫలమయ్యెను. ఒక్క జపానుదళం ఆ తీరమునకు చేరగల్గెను. కాని మరునాడు తరిమివేయబడెను.

అమెరికా యుద్ధ ప్రయత్నము

హాలిఫాక్సుప్రభువు ప్రశంస

పోలెండులో నాజీ అత్యాచారాలు

చికాగో, మే 10:— నేడు చికాగోలో నుపన్యసించుచు బ్రిటిషురాయబారి హాలిఫాక్సుప్రభువు ఇట్లు చెప్పెను:—

ప్రపంచములో నెచ్చటనుకని విని యెరుగనంత ఆయుధ సామగ్రిని తయారుచేయు ఫాక్టరీలను చూచుభాగ్యము గత సంవత్సరమునాకు కలిగెను. టోజో, హిట్లరు నాతో నున్నట్లయిన బాగుండెడిదని నేను అనేకసార్లు తలచితిని. అమెరికా యుద్ధప్రయత్నమును స్వయముగ చూచుచో తాము ప్రారంభించినయుద్ధగతి యిప్పుడెట్లున్నదో వారు బాగుగా గ్రహించియుండెడివారు.

పోలెండులో నాజీల దుర్మార్గము

పోలండులో 4 లక్షలమంది యుద్ధములో మరణించిరి. జర్మనీవారు దేశమును జయించిన తరువాత 4 లక్షలమంది పోలులు, 40 లక్షలమంది పోలీషుయూదులు ఉరితీయబడిరి వీరుగాక 20 లక్షలమంది పోలులు బలవంతపుచాకిరికై జర్మనీకి పంపబడిరనియు ఇంకా 30 లక్షలమంది తమ గృహములనుండి వెడలగొట్టబడిరనియు, 80 లక్షలమంది చెరసాలల్లో నున్నారనియు తెలియుచున్నది. పోలెండు జనాభా 3 కోట్ల 50 లక్షలు. వీరిలో 80 లక్షలకంటె ఎక్కువమంది స్త్రీ పురుషులు క్రూరశిక్షలకును, మరణమునకు గురియైరి.

పోలెండు-రష్యా సంబంధములు

పోలెండుకును రష్యాకును యిటీవల కలిగిన విభేదములకు మన మెంతయు దుఃఖించుచున్నాము. ఉభయులకు సఖ్యత కుదురుటకై బ్రిటిష్ ప్రభుత్వమువారును, అమెరికా ప్రభుత్వమువారును గట్టి ప్రయత్నములు గావించుచున్నారు.

అరువు కవులు సహాయము

అరువుకవులు బిల్లుక్రింద మనము చేసికొనుచున్న సహాయము మిత్రమండలివారి సమష్టి యుద్ధ వ్యూహరచనా విధానమునకు మరియొక పేరైనది. యుద్ధావసరమునకు సంబంధించిన ఒక ఉద్దేశ్యముతో ప్రారంభమైనపని యిప్పుడు మరియొక విధముగా పరిణమించినది. మీరు బ్రిటనకు పంపుచున్న సహాయము అరువుకవులు బిల్లు ననుసరించి మేము మిత్రమండలి దేశములకు చేయుచున్న సహాయముకంటె యెక్కువకాదు. ఉత్తర ఆఫ్రికాలో మీ నేనలకు మేము విమానములు, బాంబులు, తుపాకులు, మందుగుండు సామగ్రి మున్నగువానిని పంపుచున్నాము. విమానాశ్రయములు నిర్మించి యిచ్చుచున్నాము. ప్రతిదేశము తన శక్తి ననుసరించి యివ్వవలెననియు, అవసరమునుబట్టి పుచ్చుకొనవలెను సిద్ధాంతము సర్వత్ర అంగీకరింపబడుచున్నది. నాజీలు నాశమగువరకు ఈ సిద్ధాంతము అనుసరింపబడును.

అమెరికాలో గనుల కార్మికుల సమ్మె

మే నెల 18 తేదీ ఆరంభం

కొలంబసు (ఓహియో) అమెరికా మే 10:- అమెరికాలోని గనుల కార్మిక సంఘపు ప్రెసిడెంటు నేడు ఇట్లు చెప్పెను.

ఓహియో లోను పశ్చిమవర్జీనియాలోను గనులలో పనిచేసే కార్మికులు మే 18 తేదీ అర్ధరాత్రి దాటిన పిమ్మట సమ్మెచేసెదరు. గనుల యజమానులకున్నూ కార్మికులకున్నూ ఏర్పడినా ఖరారునామా కుదిరితేనే తప్ప ఆ తేదీని సమ్మెచేయబడును.

బట్టలధర కంట్రోలుచేయవలెను

భారతనాయకుల ప్రకటన

విపరీతపుధరలను ప్రజలు భరింపలేకుండా వున్నారు,

బొంబాయి, మే 10:— బట్టలధరను, నూలు ఉత్పత్తి, అమ్మకమును కంట్రోలుచేయవలసిన ఆవశ్యకతను స్పష్టముచేయుచు పండిత మదనమోహన మాలవ్యా, శ్రీ సి. విజయరాఘవాచారి, శ్రీ ఎమ్. ఎస్. ఆనే, సర్ ఎమ్. విశ్వేశ్వరయ్య, సర్ చిమన్‌లాలు సెటల్‌వాడు, శ్రీ జయకర్, ఎన్. సి. కేల్‌కరు, సర్ గోకులచందు నరాంగ్ మున్నగు నాయకులు, ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

ఈ యుద్ధమువల్ల సాధారణ ప్రజలకు జీవిక కత్యవసరమగు పదార్థములు సరసమైన ధరలకు లభించుటలేదు. ఆహారం తరువాత ప్రతిమానవునికి అత్యవసరమైన పదార్థములలో బట్ట ప్రధానమైనది. బట్టలధర విపరీతముగా పెరిగిపోయినట్లు వివిధమార్కెట్లనుండివచ్చువార్తలవలనప్పష్టమగుచున్నది. మధ్యతరగతివారికి, బీదలకు కావలసిన సాధారణమైన బట్టలఖరీదు అనేకరెట్లు పెరిగినది. ఇదివరకు 2రూపాయలకు లభించుచుండిన ఒక దోవతికి యిప్పుడు 11 రూపాయలు చెల్లింపవలసి వచ్చుచున్నది. యుద్ధం ప్రారంభమైనది లగాయతు మిల్లు బట్టల ఖరీదు 4½ రెట్లు పెరిగినది. దళారీలు విపరీతముగా లాభము పొందుచుండుట వల్ల బట్టలధర విపరీతంగ పెరిగినది.

ప్రభుత్వమువారు చర్య గైకొనవలెను

స్పెక్యులేషను వ్యాపారులబారినుండియు విపరీతలాభములు పొందగోరుచున్నవారి బారినుండియు ప్రజలను రక్షించుటకు ప్రభుత్వమువారు వెంటనే చర్య గైకొనవలసియున్నది. బట్టలధర కంట్రోలుచేయు టత్యవసరము. దీనితోబాటు మద్రాసుప్రభుత్వమువారు చేసినట్లు, నూలు ఉత్పత్తిని అమ్మకమును కంట్రోలుచేయు టవసరము. నూలుధరను నిర్ణయించి చేసేతపరిశ్రమకు ప్రోత్సాహ మొసంగుచో మధ్యతరగతులయొక్కయు, బీదలయొక్కయు అవసరములకు తగినంత బట్ట తయారగు నవకాశముండును. ఇట్టిసమయమున స్పెక్యులేషను వ్యాపారులను విపరీత లాభము లపేక్షించుచున్నవారిని కనికరింపరాదు. ప్రజలక్షేమమును నివారించుటకు వెంటనే కఠినచర్యలు గైకొనవలసిన సమయము వచ్చినది.

నవరాసిస్కుకు ఈశాన్యమున యుద్ధము

రషియనుసేనల సంరంభము

మాస్కో, మే 10:— నవరాసిస్కుకు ఈశాన్యమున ఉభయపక్షముల ఫిరంగులను భీషణముగా మ్రోగెను. సోవియటు విమానములు నవరాసిస్కుపై బాంబులువేసివచ్చెను.

యూక్రేనులో డాన్‌టెట్జుతీరమున చుగుయేవున కుత్తరమున జర్మను తిరుగుదాడులు విఫలమైనవి.

కొత్త అమెరికను జలాంతర్గాములు

రెండు వారాలకొకటి నిర్మింపబడుచున్నది

న్యూయార్కు, మే 10:— నేడు అమెరికా తూర్పుకోస్తాలోని ఒక నౌక నిర్మాణశాలలో నిర్మింపబడి సముద్రంలోనికి విడిచిపెట్టబడెను.

ఈ నౌకానిర్మాణశాలనుండి రెండు వారాల కొక క్రొత్తజలాంతర్గామి నిర్మింపబడుచున్నది.

జపానులోని గ్రామంపై ఫిరంగులు కాల్చబడెను

జపాను రేడియో ప్రకటన

లండను, మే 10:— టోకియో రేడియోలో ఇట్లు ప్రకటింపబడెను:—

జపానుదేశములోని భాగమైన హొక్కైడో అను దీవియొక్క సముద్రతీరమున ఆగ్నేయభాగంలో ఉన్న హోరోబెట్సు అను గ్రామంమీద గతిరాత్రి అర్ధరాత్రి దాటినపిమ్మట ఒక జలాంతర్గామి ఫిరంగులను కాల్చెను.

ఫ్రెంచినాయకుల తగాదాలు

జిరో-గాలీ సమాధాన ప్రయత్నము

జీరోసేనాని మరతులు

లండను, మే 10:— జనరలు జిరోగారు డిగాలీకి యీక్రింది రీతిగా ఒకలేఖ ఏప్రేలు 27 తేదీని వ్రాసిరని నేడు సోమవారంలండనులో అధికారికత్వా ప్రకటింపబడెను.

గవర్నరులున్ను ఆయా డిపార్టుమెంట్ల కార్యదర్శులున్ను ప్రత్యేక పరిపాలనా బాధ్యతలు లేని వ్యవహార సమర్థులు నను, రెసిడెంట్లున్ను చేరిన ఒక పరిపాలకమండలి ఏర్పాటు కావలెను. ఈ పరిపాలకమండలిలో ఒక కార్యనిర్వాహకవర్గం ఉండాలి. ఆ కార్యనిర్వాహకవర్గంలో జిరో, గాలీ సేనానులున్నూ, యుద్ధసంబంధమైన డిపార్టుమెంటుల తాలూకు కార్యదర్శులున్ను చేరియుండాలి. ఈ నిర్వాహకవర్గానికి జిరోసేనాని, గాలీ సేనాని అధ్యక్షులుగా ఉండాలి. ఉభయులు జాయింటుగా సంతకములుచేసి ప్రభుత్వ ఉత్తరువులను జారీచెయ్యాలి. విచీప్రభుత్వం ఆల్జీర్సులో అమలుపరచిన చట్టములన్నియు రద్దుకావలెను.

అక్షరాజ్యాలకు తోడ్పడి పనిచేసినవారి పేరుల జాబితాను తయారుచేయవలెను ఫాసిస్టుపక్షాభిమానం గల సంఘమును నిర్మూలించవలెను.

మిత్రసేనలు ఫ్రాన్సులో ప్రవేశిస్తే మిత్రసేనలలో చేరిన ఫ్రెంచి సేనలతాలూకు ఫ్రెంచి సేనానియే ఫ్రాన్సులోని ప్రజాశాంతి భద్రతలకు జవాబుదారీ వహింపవలెను. ఆతడు మిత్రసేనల సర్వసేనానికి జవాబుదారుడై యుండవలెను.

22-6-1940 తేదీని ఏ సభ్యులు ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోబడినవారై వ్యవహరించుచుండిరో వారే ఇప్పుడుకూడా తిరిగి వ్యవహరించెదరు.

మొరాకోలో సమావేశం

మొరాకోలోని మర్రాకేషువద్దకు గాలీ సేనాని లండనునుండి వచ్చి జిరోసేనానితో మాట్లాడవలెనని కోరుచు గాలీసేనానిని జిరోసేనాని ఆహ్వానించెను. లేదా, ఆల్జీరియాలోని బిస్కారువద్ద ఉభయులు కలిసికోవచ్చును. కౌర్ట్రాసేనానియొక్క సరియైన హోదా నాకు తెలియదు. అనిన్నీ, ప్రజాస్వామ్య ప్రభుత్వధర్మములే వర్తింపజేయబడుననియు గాలీసేనానికి తెలియజేయుచు ఏప్రేలు 21 తేదీని జిరోసేనాని ఒక ఆహ్వానమును పంపెను.

డీగాలుకు జీరో ఆహ్వానం

స్వతంత్రఫ్రెంచి పక్షనాయకులగు జీరోగారు, డీగాల్‌గారు తమ మర్రాకెషులో గాని బిస్కాలోగాని కలుసికొనవలెనని ఆహ్వానించిరి.

ఫ్రెంచికోస్తా రక్షణసన్నాహాలు

జర్మనులు అతి తొందరగా సాగిస్తున్నారు

జ్యూరిచ్, మే 10:— ఫ్రెంచి రివీరాకోస్తానుండి ప్రజలను అతి తొందరగా ఖాళీచేసి వేరేచోట్లకు పంపిస్తూ ఆ ప్రాంతాలలో కడుదిట్టమగు రక్షణలను జర్మనులు ఏర్పాటు చేస్తున్నారని యిక్కడికి వార్తలు తెలిసెను. కొన్నిచోట్ల వారు బాంబు ఫిరంగులను అమర్చి మందుగుండు ఇతర ఆయుధ సామగ్రిని చేరుస్తున్నారని తెలుపబడుచున్నది.

ఫ్రెంచి మధ్యధరా కోస్తాలో కొత్త జలాంతర్గాముల కేంద్రాలు కూడా నిర్మింపబడుచున్నవి. విమానాశ్రయాలు జలవిమానాల స్థావరాలు ఏర్పాటగుచున్నవి.

సరిహద్దు రాష్ట్రంలో మంత్రివర్గ ప్రయత్నాలు

కాంగ్రెసు మంత్రివర్గంతప్ప మరేదీ సాధ్యంగాదు

గవర్నరుకు ఖాన్ సాహెబుసూచన

పెషావరు, మే 10:— సరిహద్దురాష్ట్రంలో కాంగ్రెసు పార్టీవారు తప్ప మరే పార్టీవారైనాసరే తలకిందులా తపస్సు చేసినాకూడా మంత్రివర్గమును యేర్పరచజాలరు. ఏకోవక అల్పసంఖ్యాక సంఘమునకు చేరినవారితో కూడిన మంత్రివర్గమును యేర్పరచడం చట్టానికి విరుద్ధం గనుక యీరాష్ట్రం గవర్నరు యిటువంటి మంత్రివర్గమును యేర్పరచకూడదు. ఇటువంటి చెడ్డపద్ధతి గవర్నరు అవలంబించకూడదు. ఈరాష్ట్రంలో ముస్లింలీగు పార్టీవారు మంత్రివర్గమును యేర్పరిస్తే తాను దానిలో చేరనని రాయిబహాదరు మెహర్చందుఖన్నాగారు చెప్పారు. వీరు చేసినపని మిక్కిలి ప్రశంసనీయంగా వుంది అని యీవారం పెషావరు నగరంలో జరిగిన రెండు పక్షాల దళమువారి సభలో పెషావరు నగర కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు హకీం అబ్దుల్ జలీలుగారు చెప్పారు. మెహర్చందుఖన్నాగారు కాంగ్రెసు పార్టీలో చేరవలెనని తాను ఖన్నాగారిని కోరుచున్నానని కూడా జలీలుగారు సభలో చెప్పారు.

ఈ రాష్ట్రంలో ప్రజలందరున్ను అయికమత్యంగా వుండాలి అని సభలో డాక్టరు ఖానుసాహెబుగారు చెప్పారు.

జర్మను ప్రజల బాధ్యత

యుద్ధ సహాయకృషి అవసరంగూర్చి హిట్లరువిన్నపం

లండన్, మే 10:— నాల్గవ సంవత్సరం జర్మను యుద్ధవీరులకు శీతకాలంలో కావలసిన పరికరాలిచ్చి వారికి జర్మనుప్రజలు తోడ్పడవలసిన అవసరంగూర్చి హిట్లరు యీవారం ఒక బ్రాడ్‌కాస్టులో యీ క్రిందివిధముగా విన్నవించెను.

జర్మను ప్రజలు యుద్ధసహాయ కృషికై అత్యంత త్యాగం చేయవలసిన అవసరం కలుగుచున్నది. కాని తూర్పురంగంలో జర్మను యుద్ధవీరులు రెండో శీతకాలమున లోనైన కష్టాలతో పోల్చిచూస్తే జర్మనీలోని ప్రజలు చేసే త్యాగం అతి స్వల్పమగును.

తమ దేశంపట్లగల అభిమానం దేశయశమును రక్షించాలనే దీక్షయే వారెంత కష్టాలకైనా లోనగునట్లు చేయుటకు కారణభూతములయ్యెను. జర్మనీలోగల ప్రజలుకూడా యుద్ధకష్టాలను చవిచూచి యుండబట్టి ధైర్యము గానుండుట నేర్చుకోగల్గిరి. జర్మను యుద్ధవీరులకు వలయు వసతులన్నిటిని కలుగజేయుటకు జర్మను ప్రజలు అత్యంత త్యాగంతో యుద్ధకృషికి పూనవలెనని హిట్లరు చెప్పెను.

నష్టాన్ని పూడ్చుటకు కొత్తనావల నిర్మాణం

జర్మనుల ప్రయత్నం

లండన్, మే 10 — జర్మనీకి ఇటలీకి కలసి మిత్రమండలివారు దాదాపు 10 లక్షల టన్నుల వర్తక నావలను యుద్ధారంభంనుండినష్టపరిచారు. ఆనష్టమును పూడ్చే నిమిత్తమై క్రొత్త వర్తకనావలను తయారుచేయుటకు నావల నిర్మాణాధికారి కార్ల్ కాపెమాన్‌గారు ఆక్రమిత దేశాలలో నౌకానిర్మాణ స్థలాలన్నిటిలో ఏర్పాట్లు చేసియున్నాడు. అక్కడక్కడ నౌకా నిర్మాణాధికారులను నియమించి విశేషసంఖ్య నావలు త్వరలో తయారు చేయుటకు వారు ఉద్దేశించి యున్నారు.

సంధి చేసుకోడానికి సమయం వచ్చింది

యుద్ధదేశాలకు ఫ్రాంకోసేనాని హితవు

మాడ్రిడ్, మే 11:— ఫ్రాంకో సేనాని నిన్న కొనహోలుసందర్శనమునకు ఇటుల నడిచెను:—

యుద్ధరాజ్యాలు సంధిమాటలను విన నొల్లకున్నంతమాత్రమున — ఈ సంగ్రామము పరిష్కరించుకొనుట కిక మార్గము లేదని తలంపరాదు. ఈ పోరాటము ఇప్పుడు ఒకరినొకరు ఏమిచేయ సాధ్యంగాని మొండి యెత్తుకు వచ్చింది.

యుద్ధరాష్ట్రాలికనైనా పోరాటం విరమించి సంధి చేసుకొనవలసి దని ఫ్రాంకో సేనాని హితవొసగుచు ఇట్లనెను. "యుద్ధం ప్రారంభమై మూడుసంవత్సరాలైనది. ఇంకా సంధి చేసుకోక ఆలసించటం చాలా అవివేకం."



MATRIMONIAL

పంచ్లీ పెళ్లికి యువకులు కావలెను.

వైశ్యులలో బ్రాహ్మణుల్లో యువతులు ఉన్నారు. వివరములకు:— హాస్టేజితో. ఆంధ్ర పునర్వివాహక సంఘం, నరసాపూడి. (భీమవరం) వ. గో.

కావలెను

కస్వర్టరుతో సహా పూర్తి కానిన్ ఎక్విప్ మెంటుగల రెండు సెకండుహాండు బాయర్ ప్రాజెక్టర్లు కావలెను. వివరములకు: శ్రీ రామా టాకీస్, కొత్తగూడెం, దక్కన్.

అమ్మకము

ఒక 6 కె. డబ్లియు. 110 వాల్టుల సరిక్రొత్త డైనమో అమ్మకానికి సిద్ధంగా వున్నది. వలయువారు దిగువఅడ్రసుకు వ్రాసికొనవచ్చును. శ్రీ రామా టాకీస్, కొత్తగూడెం, (దక్కన్.)

ప్రకటన

ఇందుమూలముగా ఎల్లరకు తెలియజేయునదేమనగా, నేను తయారుచేసినటువంటి ఫ్రైడ్ డాల్ మెషిన్ పాటెంటుయొక్క రిజిస్ట్రేషనుకుగాను 10-5-43 వ తేదీన దరఖాస్తు దాఖలుచేసియున్నాను. కాబట్టి అదే మోస్తరు మెషీనును యీలోగా యెవరును అనుకరించి తయారుచేయ ప్రయత్నించగూడదు లేక అనుకరించి తయారుచేసి అమ్మజూపగూడదు. ఈప్రకటనకు యెవరుగాని, లేక యేసంఘంగాని విరుద్ధంగా ప్రవర్తించినవారిపై లీగల్ చర్య తీసుకొనబడును.

అన్ సర్ చిన్నదస్తగిరి సాహెబ్, ఫ్రైడ్ డాల్ మర్చంటు, ఉరవకొండ, గుత్తి తాలూకా అనంతపురంజిల్లా.

దివ్యమైన తరుణం

— గుడ్డ తునకలు —

సిల్కుమిక్సు నెం. 333:- ఇందులో సటిన్, మొరోక్కో, దిల్కీ-ప్యాన్, అంకాపా తదితరరకాలు కలవు. సరిక్రొత్త డిజైనులు. 1½ గజాలు మొదలు 10 గజాలు.
100 పీసులు రు. 1250/- 50 పీసులు రు. 630/-
20 పీ. రు 255/- 10 పీసులు రు. 130/-

మేలురకం మిక్సు నెం. 444:- సూటింగు, మర్టుసుడ్డలు, పాప్లిన్, స్ట్రిప్పు, చెక్కవగైరా కలవు. పొడవు 2 గజాలు మొదలు 10 గజాలు.
100 పీసులు రు. 700/- 50 పీసులు రు. 360/-
20 పీ. రు 145/- 10 పీసులు రు. 75/-

కాటన్ మిక్సు నెం. 666:- సూటింగుడ్డలు, చొక్కాగుడ్డలు, లాంగ్ క్లాతు, జాలి, నూలుబ్లౌంకెట్లు కలవు. 2 గజాలు మొదలు 10 గజాలువరకు వుండును.
200పీ.రు.675/- 100పీ.రు.340;50పీ.రు.175
20 పీసులు రు. 72/-

బ్రేడ్ మిక్సు నెం. 777 రు జిన్, కాం, మర్టింస, లాంగ్ క్లాతు, జాలి, నూలు బ్లాంకెట్లు కలవు. 1 మొదలు 5 గజాల పొడవు.
200 పీసులు రు. 540/- 100 పీ. రు. 275/-లు
50 పీ. రు. 140/- 20 పీ. రు. 58/-

మా:—ప్రతి అర్డరుతోను సాధ్యమైనంత డబ్బు ముందుగా పంపవలెను. మీరుకోరు మొత్తము వి. పి. పి. లేక ట్యాంకుద్వారా పంపవచ్చును. అంగీకరింపబడిన అర్డరు మా స్టాకులో సరకులు వున్నదే పంపబడును. మూలధర దరలనుబట్టి రేట్లు మారవచ్చును. రేట్లన్నియు బొంబాయి ఎఫ్. ఒ. ఆర్. కు పంపబడును.

VERMA BROTHERS, 6, G. Building, Ambewadi, Girgaon, Bombay 4.

రూ. 1,000 లు పందెం

అద్భుతమైన పరిశోధన

మాజిక్ ఉంగరం

మాజిక్, కనికట్టువిద్యమూలంగా తయారుచేయబడిన యీ ఉంగరం అద్భుతమైన కార్యాలను చేస్తుంది. అపాయం, రోగం నుండి కాపాడుతుంది. దుష్టగ్రహ లేమి పని చేయలేవు. ప్రణయం, వ్యాజ్యాలు, సేవలలో జయంపొంది, మితిలేనిధనం ఆర్జించగలుగుతారు వేయేల ఈ ఉంగరం మీకు అంగరక్షు. నెల రు 1-15-0 లు పోస్టేజి వేరు. గుణంలేదని ఋజువు చేస్తే నెల వాపసు. 2 (2-80)

SHRI RATNAGIRI SWAMI, P.B. No.282, (A.P.M.) LAHORE

సవాయిమేహం, మేహ పొడలకు

పాలసుగంధితైలం

సవాయిమేహము, మేహ పొడలు, మధ్యాం, చర్మరోగములు, కీళ్లనొప్పులు మొదలగు వాటిని ఖండించుటలో వజ్రయుక్తం.
20 తోలా డబ్బి రు 1-8-0. వి. పి. రు 0-7-0.
పి. శి. ఏ. అండ్ కంపెనీ, ఆయుర్వేదసమాజము, పెద్దపేట, నెల్లూరుజిల్లా.

గంటలపంచాంగం

స్వభాను సం॥ వైశాఖ శు॥ అష్టమి
1943 సం॥ మే 12 బుధవారం
బు॥ అ రా. 2-30 ఆ॥ శే పా 6-9 శేష వర్జ్యం ఉ 7-32 కు.
శు॥ నవమి మే 13 గురువారం
సు॥ న తె 4-7 ముఖ రా 8-28 వర్జ్యం ఉ 7-18 ల 9-3 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ వైశాఖ శు॥ సప్తమి
మంగళవారము

అంబేద్కరుగారి సలహా!

ఎవ్వరేపార్టీకి చెందిన వారైనప్పటికీ, ఒకతూరి ప్రభుత్వ సభ్యులుగా నియమించబడిన తరువాత వుద్యోగంలో నించి విరమించుకునేంతవరకూ, పార్టీ రాజకీయాలను కట్టిపెట్టి సభ్యులు యావన్మంది సమిష్టి బాధ్యతను వహించవలెననీ, వివాదాస్పదము లైన పాక్షిక రాజకీయాలనుగురించి వుపన్యాసాలు చేయరాదనీ ఒక సత్సంప్రదాయం యేర్పాటై వున్నది. కాని, ప్రస్తుత రాజప్రతినిధి కార్యవర్గసభ్యులు కొందరు పలుమారు యీ సంప్రదాయాన్ని భంగపరిచారు. అట్టి వారిలో కార్మికశాఖాసభ్యులైన డాక్టరు అంబేద్కరుగా రొకరు. రాజకీయాల్లో శ్రీ అంబేద్కరుగారికి స్వతంత్రభావాలుంటే వుండవచ్చుగాక—అవి లేనివా రెవ్వరు? ఆ భావాలను వూతగా జేసికొని, తమతో యేకీభవించని ఇతర రాజకీయనాయకుల నందరనూ ఖండించవలసిందేనా? రాజప్రతినిధి కార్యవర్గంలో ముస్లింలీగుపక్షపాతులున్నారు, హిందూమహాసభాప్రతినిధులున్నారు, జస్టిసుపక్షీయులున్నారు, సిక్కులున్నారు, హరిజనులున్నారు, ఏపక్షానికీ చెందని స్వతంత్రులూ వున్నారు. వీరందరూ తమతమ స్వాభిప్రాయాలను ప్రకటిస్తూ, ఇతరులను విమర్శించటానికి పూనుకుంటే ప్రభుత్వానికి దేశంలో ప్రతిష్ఠగానీ, ప్రజల్లో లక్ష్యంగానీ వుంటుందా? ఢిల్లీలో ముస్లింలీగు వార్షికసమావేశం జరిగినప్పుడు కార్యవర్గసభ్యులలో సర్ రుహమ్మద్ ఉస్మాన్, సర్ ఫిరోజ్ ఖాన్ నూన్ గార్లు సభావేదిక నలంకరించారు. ముస్లింలీగు రాజకీయసంస్థ. సంఘసంస్కరణసభ కాదు, వైజ్ఞానికసంస్థా కాదు. అలాంటప్పుడు సర్ ఉస్మాన్ ప్రభృతులు ముస్లింలీగుయొక్క రాజకీయాభిప్రాయాలతో ఏకీభవిస్తున్నట్టా లేక భేదిస్తున్నట్టా? లేక ముస్లింలీగులో ఒక అడుగూ, ప్రభుత్వంలో ఒక అడుగూ పెట్టి పరిపాలనను కొనసాగిస్తున్నట్టా? ఎవరి అభిప్రాయాలను వారు ప్రకటిస్తూ, ఎవరి అభిమానాలను వారు ప్రదర్శించ సాగితే సర్ ఉస్మాన్, సర్ ఫిరోజ్ ఖాను లకూ, సర్ జ్వాలాప్రసాదు శ్రీవస్తవా, సర్ జోగేంద్రసింగులకూ, సామ్యమెక్కడ? వీరి అధ్వర్యంకింద ప్రభుత్వం కుక్కలు పాలైన విస్తరి కాదా?

నిన్నజాతులు ఫెడరేషన్ యూజమాన్యాల కింద జరిగిన బహిరంగ సభలో మొన్న బొంబాయిలో డాక్టరు అంబేద్కరుగారు వుపన్యసిస్తూ కాంగ్రెసుకు రాజకీయ పరిజ్ఞానం శూన్యమనీ, మహాత్మా గాంధీ, మహమ్మదాలీ జిన్నాగార్లిద్దరూ రాజకీయరంగంనుంచి విరమించుకోవలసిందనీ అమూల్యమైన సలహా యిచ్చారు! జిన్నాగారు స్వతంత్రులుగా బయటనే వున్నారు. కాబట్టి శ్రీ అంబేద్కరుగారి సలహాను అనుసరించి రాజకీయ అప్రస్తుతన్యాసమే చేస్తారో, లేక అంబేద్కరుగారి సలహాకు సముచితమైన సమాధానమే చెబుతారో చూడవచ్చు. గాంధిమహాత్ముడూ, కాంగ్రెసునాయకులూ జైలులో వున్నందున అంబేద్కరుగారి సలహా వారికి అందటమూ కష్టం; అందినా వారందుకు బదులుచెప్పటు అసంభవం. తమకు సమాధానం చెప్పలేని స్థితిలో కాంగ్రెసువారి నుంచటానికి తాముకూడా బాధ్యులైవుండి అంబేద్కరుగారు కాంగ్రెసునూ, గాంధిమహాత్మునీ నిరసించటం ఏపాటి పెద్దరికమో, ఎంతవరకు భావ్యమో మేము చెప్పనక్కరలేదు. గాంధిజీని ఖండించటానికి అంబేద్కరుగారు కీర్తికాయులైన తిలక్, గోఖలే, రనడేల పేర్లను తవ్వుకొచ్చారు. గోఖలే, రనడేలు జీవించి వుంటే, దేశంలో నేడీసమస్యలు తలయెత్తి వుండేవి కావన్నారు. ఏనాడో గతించినవారి అభిప్రాయాలను నేటిపరిస్థితులకు ముడిపెట్టి మాట్లాడటం కంటె సులభమైన పని మరొకటి లేదు. జిన్నాగారు నారోజీ, గోఖలే పేర్లనుపయోగించి గాంధిజీని తెగడినాడు. ఆదే గోఖలేపేరుతో వూహాగానం చేస్తూ అంబేద్కరుగారిప్పుడు గాంధీ, జిన్నాల నిద్దరినీ అభిశంసించారు. ఎంత అసంబద్ధమో గమనించవచ్చు! ఇంతటి సహేతుక దృష్టిగల అంబేద్కరుగారే కాంగ్రెసు పెద్దల్లో కార్యకారణ బుద్ధి నశించిందనీ, గాంధిజీని గుడ్డిగా అనుసరిస్తున్నారనీ, ఎత్తిపొడిచారు. గోఖలే, రనడేగార్ల రాజ్యాంగ పరిజ్ఞానంలో అంతటి విశ్వాసం వెల్లడించిన అంబేద్కరుగారు కాంగ్రెసునాయకులు గాంధిజీ విధానంలో విశ్వాసం ప్రకటించినందుకు ఆక్రోశం వెలిబుచ్చటం ఎందుకు? బహుశా, కాంగ్రెసు నాయకులకూ అంబేద్కరుగారికీ ఒకే అంతరం వుండివుండాలి. కాంగ్రెసువారు తమకు నమ్మకం వుండే నాయకత్వాన్ని అనుసరిస్తారు. అంబేద్కరుగారు తమకు నచ్చిన నాయకులను హర్షిస్తారే గాని వారు చెప్పినచొప్పున నడుచుకోరు! ఇంతే!

అరకాన్ దండయాత్ర

అరకాన్ దండయాత్ర నిష్ఫలమగుటకు కారణముల చర్చించుచు అస్సోసియేటెడు ప్రెస్సు విలేఖరి దెలిపిన వివరములు ఈ దండయాత్రను ప్రారంభింప జేసినవారికి గాని, నిర్వహించినవారికి గాని ఏమాత్రమును గౌరవప్రదముగ లేవు. ఆక్యాబ్‌ను పట్టుకొనుటకు తగినన్ని నౌకలు లేకపోవుటయే ఈ పరాజయమునకు ప్రథమకారణమని వీరు దెలుపుచున్నారు. ఈ విషయము సైనికాధికారులకు మొదట దెలియదా? నౌకాదళసహాయము లేకుండ వీ రీదండయాత్ర నెందుకు ప్రారంభించిరి? పిమ్మట నైనను నౌకాదళసహాయము నెందుకు పంపలేదు. అరకాన్ దండయాత్ర విఫలముగా నున్నదని దెలిసినపుడైనను, వెంటనే వచ్చి తోడ్పడుట ఇండియన్ నౌకాదళము యొక్కవిధి గాదా? ఆ నౌకాదళ మేమిచేయుచున్నది. మాయానదిపై సస్యలుల చేర్చుటకు చిన్ననౌకలు గూడ లభింపకపోవుట, సకాలమునకు బ్రిటిషుసేనలు రాకపోవుట, మన్యపు జ్వరముచే బాధపడుచున్న సైనికులకు తగిన వైద్యసౌకర్యములు లేకపోవుట; మొదలగు అనేక లోపములు గూడ ఈ పరాజయమునకు తోడ్పడినవట. ఇదిగాక, యుద్ధరంగములకు పంపబడిన సైనికుల కొసగబడిన శిక్షణము గూడ సరిగ లేదనియు, అనుభవరహితులగు కొత్త సైనికులనీ రంగములకు సహాయ మంపిరనియు గూడ దెలుపబడెను. శత్రువులు బర్మా నాక్రమించి సంవత్సరము దాటినది. వారి యుద్ధపద్ధతులను మిత్రసేనలకు పరిచయమొనర్చి, అరణ్యపోరాటమున శిక్షణ మొసగుట కీవ్యవధి చాలదని యెవరును చెప్పజాలరు. అట్టి శిక్షణ మొసగక సైనికాధికారు లింతకాలమేమి చేయుచున్నారు? జపానువారు తక్కువ ఆహారముతో నెక్కువ కాలము పోరాడగలరనియు, పరిసరములలో దొరకువస్తువులతో జీవింపగలరనియు, బ్రిటిషుసైన్య మటులగాదనియు, భారతీయసైనికులకు గూడ జపానీయులకంటె ఎక్కువ ఆహారసౌకర్యములు గావలసియున్నదనియు సూచుగ దెలుపబడెను. అనగా, మిత్రసేనలు గూడ ఆహారమును తగ్గించుకొనగల్గునంతవరకు జపానీయులతో సరిగ పోరుట దుస్సాధ్యమని మన సేనానుల సిద్ధాంతమా?

బెంగాలులో ఆహారసమస్య

మంత్రివర్గము వారు పరిష్కరింపవలెను

ఫజ్లుల్ హక్కుగారి హెచ్చరిక

కలకత్తా, మే 9:—

బెంగాల్ మాజీప్రధాని ఫజ్లుల్ హక్కుగారు ఈక్రింది ప్రకటన గావించుచున్నారు:-

కేవలం ధరలను తగ్గించుటవల్ల ఆహారసమస్య పరిష్కారముకాదని నేను సుహ్రవర్దీగారిని హెచ్చరించుచున్నాను. దేశములో వస్తువులు తగినంతగా నుండుటయు మధ్యతరగతులవారును, బీదలును కొల్లింపగల ధరల కవి లభ్యమగుటయు అవసరము. ప్రస్తుతమంత్రు లేమిచెప్పినను, (ఈ సలహా హేయమైనదని ప్రజలు ఖండించినను సరే) గవర్నరు అంగీకింప సిద్ధముగా నుండుటచే, ఆహారసమస్యను సుహ్రవర్దీగారు పరిష్కరింపగలుగుదురను నమ్మకము కలుగుచున్నది. ఉదాహరణగా ఒక్కవిషయము చెప్పెదను.

13 గురు మంత్రులు 27 మంది కార్యదర్శులు

13 గురు మంత్రులుగాక, 27 మందిపార్లమెంటరీసెక్రటరీలు నియమింపబడుదురనియు, వీరికి జీతములు హెచ్చుగా నుండుననియు, నగరములలో వదంతులు వ్యాపించియున్నవి. 8 మంది మంత్రులతోను, ఒక్కపార్లమెంటరీ కార్యదర్శితోను మేము పరిపాలనము కొనసాగింపవలసినవారమైతిమి ఎక్కువమంది మంత్రులను, సెక్రటరీలను నేను నియమింపగోరినప్పుడెల్ల రాజ్యాంగ సంబంధమగు ఆటంకము లేవో చెప్పి గవర్నరు అడ్డుపడుచుండెను. ఇప్పుడు మంత్రుల మాట గవర్నరు వినుచున్నాడుగాన, ఆహారసమస్యను పరిష్కరింప జాలని చోట మంత్రులు తమ్మాట్లలోకారు. ప్రజలు హేయమైనదని బహిరంగముగా ఖండించిన సలహాను గూడ గవర్నరు అంగీకరింప సిద్ధముగా నున్నాడు. ఆహారసమస్యా పరిష్కార విషయమున ప్రస్తుత మంత్రులు గావించు సూచనలను గవర్నరు అంగీకరించునని నమ్ముచున్నాను.

కరాచీలో గొప్ప బందిపోటు కేసులో అరెస్టులు

ఒకడు అప్రూవరుఅయినాడు

కరాచీ, మే 10:—

కరాచీలో మారియటు రోడ్డులో ఒక కోటీశ్వరునియింటిలో కొంతమంది సాయుధులైన బందిపోటు దొంగలు చొరబడి విస్తోలును చూపించి ఆయింటివారిని బెదరించి 7000 రూపాయిలను తీసుకొనిపోయారు. ఈ కేసులో పోలీసువారు యిప్పటివరకు నలుగురిని అరెస్టుచేశారు. వీరిలో ముగ్గురిని బందిపోటు జరిగిన స్థలంలోనే అరెస్టు చేశారు. వీరిని ముగ్గురిని రిమాండులో వుంచారు. నాలుగవ దొంగ తాను అప్రూవరుగా వుంటానని మేజస్ట్రేటుతో చెప్పుకొన్నాడు. వీరిలో యిద్దరి మీద యితరకేసులలో యిదివరకే వారంట్లను జారీచేశారు. ముద్దాయిలందరును విద్యార్థికులే. వీరిలో ఒకడు కరాచీలో ఒక కాలేజీలో చదువుకున్నాడు. అని అప్రూవరు మేజస్ట్రేటుకు తెలియజేశాడని పోలీసువారు ప్రకటించారు.

లేబర్ ప్రభుత్వ మేర్పరుపవలెను

కార్మికులకు గౌ॥ డా॥ అంబేద్కరుగారి ఉద్బోధము

బలీయమగు కార్మికపక్షపు ఆవశ్యకత

బొంబాయి, మే 10:—

ఇండియన్ లేబర్ ఫెడరేషను బొంబాయి ఉపసంఘమువారు తన గౌరవార్థమై గావించిన విందులో నుపన్యసించుచు, ఇండియా ప్రభుత్వమునందలి కార్మికశాఖ సభ్యుడగు గౌ॥ డా॥ అంబేద్కరుగారిట్లు చెప్పిరి:—

బలీయమగు ఇండియన్ లేబర్ పార్టీ యొకటి మన దేశములో నేర్పడవలెను. లేబర్ ప్రభుత్వ మేర్పరుచుటయే ఈ పార్టీ ఆశయమై యుండవలెను.

కార్మికనాయకులలో అనేకకక్షులు చీలికలు యేర్పడు టత్యంత శోచనీయము. అందరు ఏకీభవింపవలెను. ఏకారణమునైతేనేమి కొంతమంది కార్మిక నాయకులు ప్రత్యేకసంస్థల నేర్పరచిరి. ఇది యెంతయు శోచనీయము. ఈ దేశమునందలి కార్మికోద్యమము బూటకమైనదిగా నున్నది. అనుచరులు లేనినాయకు లెందరో కలరు. తమ సంస్థయందలి లోపములను కనుగొని, వానిని తొలగించి సంస్థను బలపరుచుటకు సమయ మరుదెంచినది.

కార్మిక ప్రభుత్వము

స్వల్ప సంస్కరణలకై యజమానులను ప్రార్థించుట కార్మికసంస్థల ఆశయమై యుండరాదు. బ్రిటను నందువలె లేబర్ ప్రభుత్వముల నేర్పరుచుట వాని ఆశయమై యుండవలెను. ప్రస్తుతం పెట్టుబడిదారు లవలంబించుచున్న వైఖరివల్ల కార్మికుల స్థితిగతులను విశేషంగా అభివృద్ధిపరుప వీలు లేకున్నది. కనుక ప్రభుత్వము నేర్పరుచుటకై కార్మికులు యత్నింపవలెను.

ఐకమత్య మవసరము

ప్రస్తుతసమయమున ఉద్యమములో అనేకరకములవారున్నారు. ట్రేడ్ యూనియను కాంగ్రెస్ అధ్యక్షుడు కమ్యూనిస్టు. కార్యదర్శి మితవాది. కాంగ్రెసువాదులు, కాంగ్రెస్ సోషలిస్టు మున్నగు పార్టీలవారుగూడ కార్మికసంస్థలో నున్నారు. ఏకాశయపూరితులనువారితో కూడినబలీయమగు లేబర్ పార్టీ యొకటి యేర్పడు టత్యవసరము. కార్మికపక్షనాయకులు తమతమ విభేదములను తొలగించుకొని, ఇతర రాజకీయపక్షములనుండి వేరుపడి, ప్రత్యేకమైనట్టియు స్వతంత్రమైనట్టి కార్మికపక్షము నేర్పరచుకొను టవసరము. ఈ పని యెంతత్వరగా జరిగిన కార్మికుల కంత మేలు.

ప్రత్యక్ష యుద్ధప్రదర్శనం

మదరాసు, మే 11:—

అన్నివైపులా కర్ణపుటముల భేదించు ఫిరంగులధ్వనులు, తలలపైనుండి శత్రువుపైకి ఫిరంగిగుండ్లబారులు, ఝెంకురుగ బాంబుస్ ఫిరంగులు, చిచ్చుబాంబుల ప్రేలుడు ధ్వనులు, వట్లు జలచరించు ఉరుములవంటి విపరీత ధ్వనులు, ఇట్టి భయానక ప్రత్యక్ష యుద్ధప్రదర్శనమును మద్రాసు పత్రికా సంపాదకులు, చిత్రకారులు దక్షిణభారతమునం కొక ప్రాంతమున మొన్నను దర్శించిరి.

గుండ్లవర్షము కురియుచుండ దుర్గమమగు కొండల దాటిపోవుట; జలార్ణవమును దాటుట, అగ్నివర్షమును తప్పించుకొనుట మొదలగు విషయములందు భారతీయులకు, విదేశీయులు తర్ఫీదు నిచ్చుచుండగా సైనిక విద్యాలయమును పత్రికాప్రతినిధులు మొన్న చూచిరి. అటనుండి ఒక కొండప్రదేశమునకు పోయిరి.

కొండలపై ఫిరంగులబారులు పొదలమాటున బ్రిటిషుసైనికులు మధ్య రస్తానుండా శత్రుశకటము పోయిన చప్పుడు వినిపించెనో లేదో ఫిరంగులు మ్రోగెను, మంటలు లేచెను, పొగలు గ్రమ్మెను. శత్రుశకటము ధ్వంసమయ్యెను. శత్రువులు హతమార్చబడినట్లు బ్రిటిషుసైనికులు విజయారావములు చేసిరి. మరియొకచోట శత్రువులాడ కనిపెట్టుటకు సైనికులు పత్రికాప్రతినిధులతో సహ కొండపై మాటునయుండిరి. శత్రు సంచలనము గోచరించుటతో వారి తలలపై నుండియే ఫిరంగులు మ్రోగెను. బాంబులుప్రేలెను భయానకమగు ఈ ప్రదర్శనము నందుగూడా శత్రువు నష్టము చవిగొట్టబడెను.

తదుపరి నిరాయుధులైనపుడు, సాయుధులైనపుడు శత్రువును లొంగదీసుకొనుట, కాపలావారిని కన్నుగప్పి లొంగతీసుకొనుట ప్రదర్శించబడెను.

ప్రత్యక్ష యుద్ధరంగ మెట్లుండునో చూచాయగ పత్రికాప్రతినిధులు చూచిరి. అనంతరము సైనికశిక్షకుల, ఉపాధ్యాయులు, ఉద్యోగులతో విందు జరిగెను. తదుపరి ఫిరంగుల ప్రేల్పు ప్రదర్శనములో కొందరు పత్రికాప్రతినిధులు ధైర్యముగ ఉత్సాహముతో లక్ష్యముల కొట్టిరి. శిక్షణ ఉత్తమముగ నుండుటను అక్కడ ప్రయత్నములు జరుగుచున్నట్లు ప్రతినిధులు తెలుసుకొనగలిగిరి.

ట్యునీషియా యుద్ధము

(1-వ పేజి తరువాయి)

పైనుండి పడు బాంబులవర్షమునకు తట్టుకొనలేక కోస్తాసమీపమున కొన్నిబోట్లలో నున్న జర్మనుసైనికులు శరణువేడుచు తెల్ల జెండాలు పైకి ఎత్తిరి.

డన్‌కిర్కుకు కనికీర్చుకొనిరి

ఫ్రాన్సు అపజయముపాలైనపుడు అచ్చటి బ్రిటిషుసేన డన్‌కిర్కు లేవుకుండి బ్రిటనుకు పారిపోయినరీతిగా జర్మనులు యిప్పుడు ట్యూనీసియానుండి పరారి యగుచున్నారు. డన్‌కిర్కులో అపజయమునకు మిత్రసేనలు ఈ విధముగా యిచ్చట కనికీర్చుకొనినవి.

జర్మనులు నిలిచి పోరుదురా?

ఫిలిప్పైన్సులో జాపాను ప్రదేశమున అమెరికనులు కొన్ని నెలలు పోరాటము సాగించిన రీతిగా, బాన్ ద్వీపకల్పములోను జర్మనులు నిలువబడి పోరుసాగింతురా లేక అచ్చటినుండి ట్యూనీసియాను ఖాళీచేసి వెడలిపోవుట కుద్దేశించుచున్నారా అను సంగతి త్వరలో తేలిపోవును. ట్యూనీసియాలో ఇంకను కొంత జర్మనుసేన ఉన్నదని దానిపని తర్వాత చూచుకొనవచ్చునా, వెంటనే యూరోపుపై మాటుట కర్తవ్యమని డెయిలీమెయిలు అను లండనుపత్రిక ద్వారా లిడ్డెల్ హార్టుగారు సలహాయిచ్చిరి.

నిలిచిపోరుట కాటంకము

బాన్ ద్వీపకల్పములో త్రాగుటకు మంచినీళ్లు దొరుకవు. మంచినీళ్లు దొరకని ప్రదేశమున శత్రుసైనికు లెక్కువకాలముండుట అసంభవము. మరికొంత శత్రుసేన ఈ ద్వీపకల్పములోనికి ప్రవేశించకుండ అడ్డుపడుటకై ట్యూనిసుకు 15 మైళ్ల ఆగ్నేయమున క్రెటెవిల్లీనీ పట్టుకొన్న ప్రథమ బ్రిటిషుసైన్యము మరికొంతదూరము ముందుకు సాగెను.

అతి శీఘ్ర బ్రిటిషు పురోగమనమువల్ల ట్యూనీసియాలో అరితేరిన జర్మనులకు విస్మయము కలిగించినరీతిగనే మిత్రసేన ఈ తంత్రమువల్ల యూరోపులోను విజయపరంపరలను సమకూర్చుకొనగలుగును.

ఇతరచోట్ల ఇంకను కొలది పోరాటం

ఉత్తర ట్యునీసియా దక్షిణ ప్రాంతమున పాంటుదూఫాసుకు దక్షిణమున కల జాఘూవనుకు తూర్పుగా సిడిఎల్లాలో ఫ్రెంచివారడుగుపెట్టిరి. ఎఱ్ఱఫిడవిల్లి - ట్యూనీసు మార్గమును జర్మను లింకను పట్టుకొని ప్రాకులాడుచున్నారు. జాఘూవను కుత్తరమునను ఫ్రెంచిసేన పనిచేయుచున్నది.

భారతీయ డివిజను ప్రతాపం

4 వ భారతీయ సైనిక డివిజను బ్రిటిషు కాల్బలముతో కలసి సాగించిన దాడితోనే ట్యూనిసునగరము పడిపోయెను. ఈ పనికి బ్రిటిషు అష్టమసైన్యమునుండి ఈ డివిజనును ప్రథమ బ్రిటిషుసైన్యమునకు మార్చిరి.

మే 8 వ తేదివరకు 64 వేల మంది ఖైదీలు

నవంబరు 8 వ తేది నుండి మే 8 వ తేదివరకు ఫ్రెంచి అమెరికను బ్రిటిషుసేనలు ఖైదుచేసిన శత్రుసైనికుల సంఖ్య 64 వేలు. బిజర్టా ప్రాంతమున ఇప్పుడు పట్టుబడుచున్న జర్మనుఖైదీలను ఈ లెక్కలో ఇంకను చేర్చలేదు.

పాంటిలేరియాపై విమానదాడి

సిసిలీ ట్యూనీసియాల మధ్యనున్న పాంటిలేరియాపైన మిత్రవిమానములు భీషణముగా దాడి సాగించినవి. సిసిలీలో పాలెర్మాపైగూడ దాడి జరిగెను.

వాన్ ఆర్నింగారు

జర్మను సర్వసేనాని వాన్ ఆర్నింగారు ట్యూనీసియాలోనే వున్నారుగాని ఏవోట నున్నారో తెలియదు.

ట్యునీసియానుంచి పారిపోయే జర్మనుల సంహారం

లండను, మే 10:—

ట్యూనిస్‌నుంచిన్ని బిజర్టానుంచిన్నీ పారిపోయే శత్రువులు బాన్ ద్వీపకల్పము వద్ద నావలెక్కి పోవుచున్నారు. నిన్న నొక శత్రునావ మిత్రమండలి నావలచే ముంచబడెను. ఆ శత్రునావలో శత్రుసైనికులు గలరు. దానిలో మందుసామగ్రి కలదు. బాన్ అగ్రానికి యీశాన్యంగా 30 మైళ్లలో అది ముంచబడెను. రాసిడావద్ద లంగరు వేసియున్న శత్రునావ ముంచబడెను. ఆ నావ బద్దలైనది.

సిదిదావూదువద్ద (అనగా బాన్ ద్వీపకల్పానికి పశ్చిమంగా) సముద్రతీరంమీద ఉన్న శత్రుఫిరంగి స్థావరములమీదసముద్రం మీదనుండి మన నావలు ఫిరంగులు కాల్చి ధ్వంసంచేసెను.

పాంటిలేరియా దీవిపై 10 లక్షల పౌనుల బరువు తూకంగల బాంబులు వేయబడెను.

మెస్సీనా దేవుమీద పట్టపగలు పెద్ద విమానదాడిని మిత్రవిమానాలు జరిపెను.

ఏడెయను సముద్రంలో నిన్న నొక శత్రు సర్వకనావ ముంచబడెను. మరొకటి తునుకబడెను.

దేశంలో అరెస్టులు

సమష్టి జుర్మానాలు

ఒక పోలీసు సబు ఇన్‌స్పెక్టరును కత్తులతో పొడిచారు

బొంబాయి, మే 10:—

బొంబాయి రాజధానిలో పిఖోనీ అనే గ్రామంలో ఒక ఇంటిలో ఒకడు దాగివున్నాడని తెలిసినందున వానినిఅరెస్టుచేయడానికి యిద్దరుకనిస్టేబులున్ను ఒక పోలీసు సబు ఇన్‌స్పెక్టరున్ను ఈనెల 9 తే అగ్రామానికి వెళ్లారు. వారా ఇంట్లోకి వెళ్ళగానే ఆ యింట్లో వున్నవారు చాలామంది సబు ఇన్‌స్పెక్టరును కత్తులతో పొడిచారు. అతడు తుపాకిని కాల్చబోతే దానిని ఇంటిలో వున్నవారిలో ఒకడు లాగేశాడు. ఆతడు దానినినాలుగుసారులు పేల్చాడు సబుయిన స్పెక్టరు కిందపడిపోయాడు. ఆ యింట్లో వున్నవారందరున్ను పారిపోయారు. తరువాత మరికొంతమంది పోలీసువారక్కడికివెళ్లి సబుయిన స్పెక్టరును హాస్పిటలుకు పంపారు. అతనిని హాస్పిటలులో వుంచి చికిత్స చేస్తున్నారు.

ఒక కనిస్టేబువీద పిస్తోలు నుకాల్చాడు

ఈ నెల 8 వ తేదీ రాత్రి బొంబాయిలో పారెలులో యిద్దరు మనుష్యులు దారివెంట వెళుతూవుండగా అక్కడ డ్యూటీమీద వున్న పోలీసు కనిస్టేబుకు వారిమీద అనుమానం కలిగింది. అతడు వారిని ఆపేశాడు. వారిలో వకడు చటుక్కున వక పిస్తోలునుతీసి ఆ కనిస్టేబుమీద గురిపెట్టి దానిని మూడుసారులు పేల్చాడు. కనిస్టేబుకు వక గుండు తగిలింది. అతడు పడిపోయాడు. వారిద్దరున్ను పారిపోయారు.

ఊరేగింపులో చేరినందుకు ఈనెల 9 వ తేదీని అరెస్టు

సూరతులో జరిగిన ఊరేగింపులోవున్నవారిలో ఒకరిని వెంటనే పోలీసువారు అరెస్టుచేశారు.

ఇళ్లసోదాలు అరెస్టులు

ఈవారం (10) పొద్దున్న కలకత్తాలో పోలీసువారు ఆరుయిళ్ళను సోదాచేశారు. కొన్ని కాగితాలను యిద్దరు మనుష్యులను స్టేషనుకు తీసుకొనివెళ్లారు.

సమష్టి జుర్మానాలు

సంయుక్తరాష్ట్రాలలో అలహాబాదు జిల్లాలో కొన్ని గ్రామాలమీద 10725 రూపాయలున్ను లక్నో జిల్లాలో కొన్ని గ్రామాలమీద 8320 రూపాయలున్ను సమష్టి జుర్మానా వేశారు.

పింజరుపూరు బాంబుప్రేలుడుకేసు

సింధురాష్ట్రంలో పింజరుపూరులో వక బాంబు పేలింది. యిద్దరు సయిన్సు విద్యార్థులకున్ను మరియిద్దరికిన్నీ గాయాలుతగిలాయి పోలీసువారు 12 మందినీమీద స్పెషలు కోర్టులో కేసుచేశారు. వీరుబాంబులను తయారుచేస్తున్నారు. మంత్రులుగావున్న యిద్దరు హిందువుల యిళ్లయందు టను బాంబులను పడేస్తున్నారు. రహస్యంగా అచ్చాఫీసు పెట్టి అక్రమకరపత్రాలను అచ్చువేసి వాటిని పంచిపెడుతున్నారు. వీరు వక పుట్ర సంఘానికిచేరినవారు అని పోలీసువారు ఫిర్యాదులో తెలియజేశారు. 12 మంది మీదాకూడా మేజస్ట్రేటు యీవారం (10) నేరమునుమోపాడు. తాము నిర్దోషులమని 12 మందికూడా చెప్పారు. మేమిప్పుడు నోటు మెంటులు చేసేదిలేదు. తరువాత చేస్తామని వీరు కోర్టులో చెప్పారు. మరియిద్దరు ముద్దాయిలు అప్రూవరులైనారు. అప్రూవరు లిద్దరున్ను మరి 13 మందిన్నీ ఫిర్యాదీల పక్షమున ఇప్పటివరకు సాక్ష్యం చెప్పారు.

సమష్టి జుర్మానా

కన్నడజిల్లాలో కుట్టా తాలూకాలో హల్కూరు, హెడ్డేగ్రామాలమీద 1000 రు సమష్టి జుర్మానా వేశారు.

మదరాసు (సెలవుల) హైకోర్టు:

శ్రీ టి. రాజభూషణరావు కేసు వాయిదా

(న్యా॥ హాపెల్ గారి ఎదుట)

మదరాసు, మే 11:—

స్పెషలు డ్రీమినలుకోర్టు ఆర్డినెన్సు 2 1942) క్రింద కొప్పూరు స్పెషలు మేజిస్ట్రేటుచే శ్రీ టి. రాజభూషణరావుకు విధింపబడిన 1 సం॥రం కఠినశిక్ష, సక్రమము న్యాయము కా